


# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి-1, సంచిక-1, గురువారం 30-07-2026, ఎడిటర్ రాథోడ్ రాజు పేజీలు-4 వెల రూ.4/-

## తమిళనాడు సర్కారు కీలక నిర్ణయం.. వారానికోసారి మిడ్ డే మీల్‌గా చికెన్ బిర్యానీ..!



పాఠశాల విద్యార్థుల కు మరింత పౌష్టికాహారం అందించడంతోపాటు భోజనాన్ని ఆసక్తికరంగా మార్చేందుకు తమిళనాడు లోని విజయ్ ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వారానికి ఒకసారి 'చికెన్ బిర్యానీ' అందించే అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే, దేశంలోనే సుదీర్ఘకాలంగా అమలవుతున్న ఈ పథకంలో ఇదొక ముఖ్యమైన మార్పు అవుతుంది.ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సాంఘిక సంక్షేమ, మహిళా సాధికారత శాఖతో సంప్రదింపులు జరిపిన తర్వాత తుదినిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. వారానికి ఒకసారి ప్రోటీన్ అధికంగా ఉండే చికెన్ బిర్యానీని అందించడంవల్ల విద్యార్థుల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.దాంతోపాటు భోజనం నాణ్యతను, ముఖ్యంగా పాఠశాలలకు సరఫరాచేసే బియ్యం నాణ్యతను మెరుగుపరిచే

2

## రెండేళ్లకే పోలియో... భర్త చేతిలో గృహహింస... కష్టాల సుడిగుండాలు దాటిన ధీరవనిత..!

కామన్వెల్త్ క్రీడల్లో పారా అథ్లెటిక్స్‌లో దేశానికి మొట్టమొదటి స్వర్ణం అందించింది షర్మిలా ధన్కర్ మహిళల పారా షాట్‌పుట్ విభాగంలో సత్తా చాటిన షర్మిల గోల్డ్ మెడల్‌తో చరిత్ర సృష్టించింది. రెండేళ్ల వయసులోనే పోలియోకు గురైన ఆమె.. అడుగడుగునా కష్టాలు,భర్త చేతిలో గృహహింసను చవిచూసింది. కష్టాల సుడిగుండాలను దాటి గ్లాస్గోలో పసిడి వెలుగులు విరజిమ్మింది. 40 ఏళ్ల వయసులో దేశం గర్వపడే విజయంతో వైరలవుతున్న షర్మిల ప్రస్థానమిది.కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్‌లిఫ్టర్లు వరసగా పతకాలతో అదరగొడుతున్నారు. వారికి మేము ఏమీ తక్కువ కాదని చాటుతూ పారా అథ్లెట్ షర్మిలా ధన్కర్ పసిడితో మెరిసింది. సోమవారం జరిగిన షాట్‌పుట్ ఫైనల్లో ఇనుపగుండును ఏకంగా9.81 మీటర్ల దూరం విసిరిన ఆమె గోల్డ్ మెడల్ సాధించింది. ఈ ఈవెంట్లో మొట్టమొదటి స్వర్ణంతో వార్తల్లో నిలిచిన పారా అథ్లెట్‌గా చరిత్రకెక్కిన షర్మిల జీవితంలో కన్నీళ్లు, కష్టాలు ఎన్నో.అసలే పోలియోతో సతమతమవుతున్న ఆమెను వైవాహిక జీవితంలో చేదు అనుభవాలను మరింత కుంగదీశాయి. అయినా జీవితంపై ఆశకోల్పోని షర్మిలా తన ఇద్దరు పిల్లల కోసం బతకాలనుకుంది.



ఆత్మవిశ్వాసం కూడదీసుకొని.. పారా అథ్లెటిక్స్‌లో అడుగుపెట్టింది. కామన్వెల్త్‌లో స్వర్ణంతో తన కలను సాకారం చేసుకున్న షర్మిల జీవితంలో నిరాశ నిస్పృహలకు లోనవ్వకూడదని చాటుతోంది.

2

## అల్లు అర్జున్ గొప్ప మనసు.. ఫ్యాన్స్‌కు ఉచిత ప్రమాద బీమా!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానుల పట్ల ఉన్న అంతులేని ప్రేమాభిమానాలను మరోసారి చేతల్లో చూపించాడు. కేవలం తెరపైనే కాకుండా, నిజ జీవితంలోనూ తమను ఆదరించే అభిమానుల కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆయన ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ వేదికగా ఘనంగా జరిగిన 'అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్' వార్షిక సదస్సు ఈ కార్యక్రమానికి వేదికైంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర సహా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు వెయ్యి మందికి పైగా ఫ్యాన్ అసోసియేషన్ ప్రముఖులు, ప్రధాన నాయకులు అత్యంత

2

## బీహార్‌లో పేపర్ లీక్ కేసు.. రూ.1.2 కోట్లు వసూలు చేసిన డాక్టర్ అరెస్ట్..!



బీహార్‌ను కుదిపేసిన బీపీఎస్‌సీటీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష-3 పేపర్ లీక్ కేసు లో ఆర్థిక నేరాల విభాగం దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ మనీశ్ కుమార్ ను అధికారులు అరెస్ట్ చేశారు. ఈ డాక్టర్ పరీక్షకు ముందే 30 మంది అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు అందించి.. వారి నుంచి సుమారు రూ.1.2 కోట్లు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈవోయూ అధికారుల కథనం ప్రకారం.. డాక్టర్ మనీశ్ కుమార్ ఎలాంటి ఆనవాళ్లు లేకుండా సీల్ ప్రశ్నాపత్రాల బాక్సులను తెరిచి, తిరిగి మూసివేయడంలో నైపుణ్యం సంపాదించాడు. ప్రతి అభ్యర్థి నుంచి రూ.50,000 కమీషన్‌గా తీసుకున్నాడు. తన సహచరులైన డాక్టర్ శివ్, డాక్టర్ శుభంతో కలిసి ఈ రాకెట్‌ను నడిపినట్లు గుర్తించారు. 2024 మార్చి 15న జరిగిన పరీక్షకు ముందు పట్నాలోని ఓ హోటల్‌లో 30 మంది అభ్యర్థులకు బస ఏర్పాటు చేసి, వారికి ముందుగానే ప్రశ్నాపత్రాన్ని అందించాడు.మార్చి 14న భాబువాలోని కోహినూర్ హోటల్‌పై అధికారులు దాడి చేసినప్పటికీ..

## డీసీపీ ఆదేశాల మేరకే విద్యార్థుల ఆందోళనపై పెల్లెట్ గన్స్



హైదరాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్) జులై 20 సీజేపీ నేతృత్వంలోని విద్యార్థుల ఆందోళనపై డీసీపీ ఆదేశాల మేరకే పెల్లెట్ గన్‌లను ప్రయోగించినట్లు జనరల్ డైరీ స్పష్టం చేసింది. ఢిల్లీ పోలీసుల డిప్యూటీ కమిషనర్ (డీసీపీ) ఆదేశాల మేరకే రెండు రౌండ్లు పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపినట్లు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీలో ఆర్ఎఎఫ్ డిప్యూటీ కమాండర్ నమోదు చేసిన నివేదిక తెలిపింది. ఈపత్రం విద్యార్థుల నిరసనపై పెల్లెట్లను వినియోగించారని ధృవీకరించిన మొదటి పత్రం. నిరసన జరిగిన రెండు రోజుల అనంతరం జులై 22న తెల్లవారుజామున 1.24గంటలకు ఢిల్లీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఈ వివరాలను డైరీలో మోదు చేసినట్లు జాతీయ మీడియా తెలిపింది."20/7/2026 నాటి ఘటనకు సంబంధించి, సిజెపి నిరసన

## అమెరికా రష్యాపై ఆంక్షల బిల్లు.. భారత్, చైనాలపై సుంకాల చిల్లు

రష్యా, ఇరాన్‌లపై ఆంక్షల బిల్లును అమెరికా సెనెట్‌లో ప్రవేశ పెట్టారు. ఆ దేశాల నుంచి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం సుంకాలు విధించేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమైంది. దివంగత నెటర్ లిండ్సే గ్రాహం ఈ బిల్లును



రూపొందించారు. రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే ప్రధాన దేశాలపై ఆంక్షలు, ఇరాన్‌పై జరిమానాలు విధించడమే ఈ బిల్లు ఉద్దేశం. ఈ బిల్లుకు సెనెట్‌లో 86 ఓట్లు అనుకూలంగా, 12 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి.ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో బిల్లును ఆ దేశ మద్దతు కోరుతున్న అమెరికా సెనెట్‌లో ప్రవేశపెట్టడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా ఆక్రమణను లిండ్సే గ్రాహం వ్యతిరేకించారు. ఆయనకు నివాళిగా ఈ బిల్లును సెనెట్‌లో ప్రవేశ పెట్టారు. అందుకే ఈ బిల్లుకు లిండ్సే గ్రాహమ్ పేరు పెట్టారు.ఇంధన ఎగుమతుల ద్వారా రష్యా ఆర్జిస్తున్న ఆదాయాన్ని కట్టడి చేసేందుకు, ఇరాన్‌పై చర్యలు తీసుకునేందుకు ట్రంప్‌నకు అవకాశం ఈ బిల్లు కల్పిస్తుంది. ప్రతినిధుల సభ (ఎశీబంవ శీట =వజూతీవంవఅ్‌ూఅఱవం) కూడా ఆమోదిస్తే ఈ బిల్లు చట్టంగా మారుతుంది. అదే జరిగితే భారత్, చైనాతో సహ ప్రధాన దేశాలు వంద శాతం టారిఫ్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అధిక సుంకాలు విధిస్తారు

## తల్లిదండ్రుల చెంతకు చేరిన కిడ్నాప్ కు గురైన చిన్నారి

- 6 గంటల్లో కిడ్నాప్ కేసును ఛేదించి సురక్షితంగా రక్షించిన జిల్లా పోలీసులు.
- కిడ్నాప్ చేసిన మహిళ, అక్రమంగా తన వద్ద చిన్నారిని ఉంచుకున్న మహిళ, ఇద్దరి అరెస్ట్.
- చిన్నారిని తల్లిదండ్రులకు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



## జపాన్ భూకంపంలో 13 మంది మృతి - ప్రధాని తకాయిచి

టోక్యో: జపాన్‌లో మంగళవారం 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఆ భూకంపంలో సుమారు 13 మంది మృతిచెందినట్లు జపాన్ ప్రధాని సనాయి తకాయిచి తెలిపారు. కషిమా పట్టణంలో ఓ మాల్ కూలింది. ఆ ఘటనలో ఇద్దరు మృతిచెందినట్లు తెలిసింది. దక్షిణ జపాన్‌లోని ప్రధాన ద్వీపమైన క్యుషులో మంగళవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 7.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. జపాన్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ 'ఎన్‌హెచ్‌కే' అందించిన సమాచారం ప్రకారం కషిమా టౌన్‌లోని దెబ్బతిన్న అయోన్ షాపింగ్ మాల్‌లో పలువురు చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. ఈ మాల్‌లో భారీ పేలుడు సంభవించిందని, దీనివల్ల కొందరు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని తొలుత పోలీసు వర్గాలు వెల్లడించాయి.భూకంపం వల్ల భారీ నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ డిజాస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధాని తకాయిచి వెల్లడించారు.

## తెలంగాణలో పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీ.. నోటిఫికేషన్లు విడుదల



హైదరాబాద ,(రిపబ్లిక్ హిందుస్థాన్): తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల భర్తీకి బుధవారం నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో మొత్తం 7,437ఉద్యోగాల భర్తీకోసం టీఎస్ఎల్పీఆర్బీ (తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్) నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసింది. ఈ మేరకు బోర్డ్ చైర్మన్ వీవీ శ్రీనివాసరావు ఉద్యోగ ఖాళీల భర్తీ వివరాలను వెల్లడించారు. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫైర్ డిపార్ట్‌మెంట్, జైళ్ల శాఖల పరిధిలోని ఖాళీలను ఈ నాలుగు నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించే కచ్చితమైన తేదీలను బోర్డు త్వరలోనే అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఎఞఞ.్రఞూఔఎ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు చేసుకోనే ముందు అభ్యర్థులు నోటిఫికేషన్‌లోని అన్ని అర్హతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తు చేసుకొనే ముందే అభ్యర్థులు తమ శారీరక, వైద్య ప్రమాణాలు సరిగ్గా ఉన్నాయో? లేదో? సివిల్ సర్జన్ చేత

## బాన్సువాడలో కాన్పుల ఇన్ఫెక్షన్ల కలకలం ఇద్దరు నర్సింగ్ ఆఫీసర్ల సస్పెన్షన్..

హైదరాబా ,(రిపబ్లిక్ హిందుస్థాన్): బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో కాన్పుల ఆపరేషన్ల అనంతరం బాలింతలు ఇన్ఫెక్షన్‌కు గురైన ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆపరేషన్ థియేటర్‌లో శస్త్రచికిత్స పరికరాలు, దుస్తులను సరిగ్గా స్టెరిలైజ్ చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించినందుకుగాను ఆసుపత్రి నర్సింగ్ ఆఫీసర్లు ఎమ్.జమున, పి.రజనిలను సస్పెండ్ చేస్తూ ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా

మొదటి పేజీ తరువాయి

## తమిళనాడు సర్కారు కీలక నిర్ణయం..
## వారానికోసారి మిడ్ డే మీల్‌గా చికెన్



అంశంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం తమిళనాడులో 1 నుంచి 10వ తరగతి వరకు సుమారు 40 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా 1 నుంచి 8వ తరగతి వరకు 32 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం చేకూరుతోంది.ఈ రెండు పథకాలను 11, 12 తరగతులకు కూడా విస్తరించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. దీనివల్ల మరో 8 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని అంచనా. హయ్యర్ సెకండరీ విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంవల్ల వారి హాజరు మెరుగుపడి, డ్రాపవుట్లు తగ్గుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలో ఇలాంటి పథకాలకు మార్గదర్శకంగా నిలిచిన తమిళనాడు, చికెన్ బిర్యానీ ప్రతిపాదనతో మరో ముందడుగు వేసినట్టు అవుతుంది.

## అల్లు అర్జున్ గొప్ప మనసు..
## ఫ్యాన్స్‌కు ఉచిత ప్రమాద బీమా!

ఉత్సాహంగా హాజరయ్యారు.అయితే ఈ ప్రత్యేక వేదికపై అల్లు అర్జున్ ఏడు రాష్ట్రాల నుంచి విచ్చేసిన తన అభిమానులందరికీ ఎటువంటి సభ్యత్వ రుసుములు లేకుండా, పూర్తిగా ఉచిత ప్రమాద బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ గొప్ప సంక్షేమ పథకం కింద రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులకు రూ. 5 లక్షలు, అలాగే జిల్లా స్థాయి కమిటీ సభ్యులకు రూ. 3 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజ్ లభించనుంది. అంతేకాకుండా, ఈ బీమాకు సంబంధించిన అధికారిక కార్డులను స్వయంగా తన చేతుల మీదుగా అభిమానులకు అందించి వారిలో సరికొత్త జోష్ నింపారు.సినిమాల సక్సెస్‌లను పంచుకోవడమే కాకుండా, కష్టసుఖాల్లోనూ తన అభిమానుల కుటుంబాల భద్రత



మరియు భవిష్యత్తు ఎంతో ముఖ్యమని భావించి బన్నీ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయంపై ప్రస్తుతం సినీ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ ప్రశంసల వర్షం కురుస్తోంది. కేవలం రీల్ హీరోగానే కాకుండా తన ఆర్మీకి నిజమైన రక్షణ కల్పిస్తున్న అల్లు అర్జున్‌ను నెటిజన్లు, అభిమానులు 'అసలైన రియల్ హీరో' అంటూ ఎంతో గర్వంగా కొనియాడుతున్నారు.

## బీహార్‌లో పేపర్ లీక్ కేసు..
### రూ. 1.2 కోట్లు వసూలు చేసిన డాక్టర్ అరెస్ట్..!



మనీశ్ కుమార్ అక్కడి నుంచి తప్పించుకున్నాడు. అయితే హోటల్‌లోని సీసీటీవీ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలతో పోలీసులు అతడిని గుర్తించారు. పట్నా మెడికల్ కాలేజ్ హాస్పిటల్ నలంద మెడికల్ కాలేజ్ హాస్పిటల్ విద్యార్థుల డేటాను పరిశీలించి అతడి గుర్తింపును ధ్రువీకరించుకున్నారు. ఈ డాక్టర్ మనీశ్ పేపర్ లీక్ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న సంజీవ్ ముఖియా కుమారుడని అధికారులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 296 మందిని అరెస్ట్ చేశారు

## బాన్సువాడలో కాన్పుల ఇన్ఫెక్షన్ల కలకలం
## ఇద్దరు నర్సింగ్ ఆఫీసర్ల సస్పెన్షన్..




జూలై 10, 11 తేదీల్లో బాన్సువాడ ఆసుపత్రిలో సిజేరియన్లు చేయించుకున్న ఐదుగురు బాలింతలకు తీవ్రమైన ఇన్ఫెక్షన్ (సెప్సిస్) సోకింది. పరిస్థితి విషమించడంతో వారిని నిజామాబాద్ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ శోభ ఆధ్వర్యంలోని ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆపరేషన్ థియేటర్లలో పరిశుభ్రత నిబంధనలు పాటించకపోవడం, సర్జికల్ పరికరాల స్టెరిలైజేషన్‌లో లోపాలుండడం వల్లే ఈ ఇన్ఫెక్షన్లు సోకాయని కమిటీ తేల్చింది. దాంతో బాధ్యులైన నర్సింగ్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఉన్నతాధికారులు వారిని సస్పెండ్ చేశారు. కాగా సస్పెషన్ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కె.ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు వైద్యమంత్రి, టీవీవీపీ కమిషనర్, కామారెడ్డి కలెక్టర్‌కు లేఖలు రాశారు.

మొదటి పేజీ తరువాయి

# రెండేళ్లకేపోలియో... భర్త చేతిలో గృహహింస...
# కష్టాల సుడిగుండాలు దాటిన ధీరవనిత..!

## 19 ఏళ్లకే బలవంతపు పెళ్లి...

హర్యానాలోని రేవారీకి చెందిన పేద కుటుంబంలో జన్మించిన షర్మిల రెండేళ్లకే పోలియో బారిన పడింది. ఆమె తల్లి అంధురాలు, తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. 19 ఏళ్లకే బలవంతంగా కన్నవారు ఆమెకు పెళ్లి చేశారు.

అయితే.. భర్త ఆమెను తరచూ కొట్టేవాడు. ఇద్దరు పిల్లలు పుట్టినా అతడి ప్రవర్తన మారలేదు. ఓ రోజు రాత్రి అతడు పశువులా మరాడు. 11 గంటల నుంచి ఉదయం 3 గంటల వరకూ ఆమె తీవ్రంగా కొట్టాడు. అలాంటి శాడిస్టు మొగుడితో బతకడం తనవల్ల కాదనే నిర్ణయానికి వచ్చిన షర్మిల అదే రోజు.. తన ఇద్దరు కూతుళ్లను తీసుకొని పుట్టింటికి వచ్చేసింది.



# డీసీపీ ఆదేశాల మేరకే విద్యార్థుల ఆందోళనపై పెల్లెట్ గన్స్

సందర్భంగా ఆందోళనకారులను అదుపు చేయడానికి, జోన్ -1 .(జంతర్‌మంతర్) డిసిపి (నార్త్) రాజాభాటియా ఆదేశాల మేరకు తాము విధుల్లో ఉన్నప్పుడు నాన్ ఎలక్ట్రికల్ షెల్స్ (55), ఎలక్ట్రికల్ షెల్స్ (15), టియర్ గ్యాస్ గ్రెనేడ్లు (5), అల్లర్ల నిరోధక గన్ -ఎఆర్‌జి (2), బాలిస్టిక్ కాట్రిడ్జ్‌లు- బిసి(2), ప్లాస్టిక్ పెల్లెట్లు -పిపి(2) రెండు రౌండ్‌లను వినియోగించాం" అని ఆర్ఎఎఫ్ బెటాలియన్ 108కి చెందిన డిప్యూటీ కమాండర్ సతీష్ కుమార్ సాంగ్వాన్, డిఒ కార్యాలయానికి వచ్చి వెల్లడించారు. 0008 నెంబర్‌తో ఉన్న డైరీలో హిందీలో రాసి ఉంది, సబ్ ఇన్‌స్పెక్టర్ సంతకం, పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ముద్ర కలిగి ఉన్నాయి. ఈ ఆరోపణలపై సిఆర్‌పిఎఫ్ ఇప్పటికే విచారణను ప్రారంభించింది. ఈ నివేదికపై స్పందించేందుకు డిసిపి అందుబాటులో లేరు. ఢిల్లీ పోలీసులు , సిఆర్‌పిఎఫ్ రెండూ కూడా దీనిపై అధికారికంగా స్పందించడానికి నిరాకరించాయి.

### డీసీపీ వివరణ

ఢిల్లీ పోలీసుల అంతర్గత విచారణలో డిసిపి రాజాభాటియా తప్పించుకునేందుకు యత్నిస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో తాను కన్నాట్ ప్లేస్ ఔటర్ సర్కిల్ లేదా జంతర్ మంతర్ ప్రాంతంలో లేనని డిసిపి రాజాభాటియా పోలీసు ఉన్నతాధికారులకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇతర జిల్లాల నుండి పిలిపించిన ఇద్దరు డిసిపి స్థాయి అధికారులను జులై 20న కన్నాట్ ప్లేస్ పరిసరాల్లోని వివిధ సిఆర్‌పిఎఫ్ బృందాలకు కేటాయించినట్లు తెలిపారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నివేదిక గురించి డిసిపి రాజాభాటియా మాట్లాడుతూ.. జులై 20 మధ్యాహ్నం తాను అశోక్ రోడ్డులోని మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న పటేల్ చౌక్, గోల్ డాక్ ఖానాలో విధుల్లో ఉన్నానని చెప్పారు. జూలై 20, 2026 మధ్యాహ్నం పల్లికా బజార్ గాంధీ చక్రం




సమీపంలోని 'అవుటర్ సర్కిల్' ప్రాంతంలో ఇతర డిసిపి స్థాయి అధికారులు, ఆర్ఎఎఫ్ సిబ్బంది ఉన్నారని అన్నారు. తాను ఆ ప్రాంతానికి దూరంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఘటనల జరిగిన రెండు రోజుల అనంతరం.. సిఆర్‌పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ తగిన పరిశీలన లేకుండానే జనరల్ డైరీని నమోదు చేశారని డిసిపి విచారణలో పేర్కొన్నట్లు ఆ అధికారి తెలిపారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు**

**- వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సమీక్ష**

హనుమకొండ ,(రిపబ్లిక్ హిందుస్థాన్)): జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు.బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆర్‌బీఎస్‌కే బృందాలు మరియు సంబంధిత వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాతా-శిశు ఆరోగ్య సేవలు, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం, సార్వత్రిక టీకాల కార్యక్రమం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ (చీజణ), సీజనల్ వ్యాధుల నివారణ, గురుకుల పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.కేంద్రాల వారీగా ఆరోగ్య సేవల పురోగతి, మాతా-శిశు సంరక్షణ, టీబీ కేసుల గుర్తింపు, చికిత్స, టీకాల అమలు, అసంక్రమిత వ్యాధుల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. పనితీరు మెరుగుపరచాల్సిన కేంద్రాలకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులను ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించేలా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మరియు నవజాత శిశువులకు అందించే సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మరింత




వేగవంతం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు చేపట్టాలని తెలిపారు. టీబీ రోగులకు చికిత్సతో పాటు పోషకాహారంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అసంక్రమిత వ్యాధులు అయిన మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.గురుకుల విద్యాలయాల్లో ఆర్‌బీఎస్‌కే బృందాలు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని, అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే వైద్యశాఖ అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్మోహన్ రావు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మురళి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో అశోక్ రెడ్డి, ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే అధికారులు

## 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని చెంచు కాలనీ

**– ఇంటి పట్టాలు, పక్కా ఇళ్లు, డ్రైనేజీ, ఆరోగ్య కేంద్రం కోసం స్థానికుల ఆవేదన**

**– సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవు: సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్**

కడప ,(రిపబ్లిక్ హిందుస్థాన్) కడప నగరంలోని చెంచు కాలనీ (అల్లూరి సీతారామరాజు నగర్) గత మూడు దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలకు నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు సిపిఎం బృందం నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో పలు కీలక సమస్యలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.జూలై 23న నిర్వహించిన ఈ సర్వేలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే. శ్రీనివాసులు రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జకరయ్య, జిల్లా అధ్యక్షుడు రఘు, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్, హమాలీ యూనియన్ నాయకుడు తిమ్మయ్య తదితరులు పాల్గొని కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను నమోదు చేశారు.చంద్రశేఖర్ మాట్లాడుతూ, 1996లో రామరాజుపల్లె రెవెన్యూ ప్రభుత్వ భూమిలో చెంచు కాలనీ ఏర్పాటైందని, ప్రస్తుతం 700కు పైగా కుటుంబాలు ఇక్కడ నివసిస్తూ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. వీరిలో సుమారు 70 చెంచు కుటుంబాలు దశాబ్దాలుగా స్థిర నివాసం ఉంటున్నప్పటికీ, ఇంకా 25 కుటుంబాలకు ఇంటి స్థల పట్టాలు, పక్కా గృహాలు మంజూరు కాలేదని పేర్కొన్నారు.కాలనీలో వర్షాకాలం వస్తే వరద నీరు చేరి ప్రాంతమంతా చెరువును తలపించే పరిస్థితి నెలకొంటోందని, రైల్వే ట్రాక్ సమీపంలో వర్షపు నీరు వెళ్లేందుకు పెద్ద డ్రైనేజీ కాలువ నిర్మించాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్నప్పటికీ అధికారులు స్పందించలేదని ఆరోపించారు.అదేవిధంగా, అల్లూరి సీతారామరాజు నగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో ప్రజలు వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలో అంతర్గత రహదారులు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వంటి కనీస మౌలిక వసతులు కూడా సరిగా లేవని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోనూ నిర్లక్ష్యం కొనసాగుతోందని స్థానికులు సర్వే బృందానికి వివరించినట్లు చెప్పారు.సర్వేలో సర్వే నంబర్ 116/3 పరిధిలో 30 సంవత్సరాలుగా నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, చెంచు కాలనీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది.ప్రభుత్వం, రెవెన్యూ మరియు కార్పొరేషన్ అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ హెచ్చరించారు.



## గడువులోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

**– రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**– 97.15 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన ఆదిలాబాదు జిల్లా**

**– బోథ్ నియోజకవర్గంలో వంద శాతం ప్రక్రియ పూర్తి: కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



ఆదిలాబాదు,(రిపబ్లిక్ హిందుస్థాన్) రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే, వారిని సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చేలా రేషనలైజేషన్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గడువులోగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ 97.15 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బోథ్ అసెంబ్లీ నియోజకవర్గంలో డిజిటలైజేషన్ వంద శాతం, ఆదిలాబాదు నియోజకవర్గంలో 98.15 శాతం పూర్తయిందని వెల్లడించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి వివరాలు తెలియజేయడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అన్ని రాజకీయ పార్టీల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి పారదర్శకతతో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చిత్రు, డీఆర్వో స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర అధికారులు, సిబ్బంది,

# తల్లిదండ్రుల చెంతకు చేరిన కిడ్నాప్ కు గురైన చిన్నారి

ఆదిలాబాద్ ,(రిపబ్లిక్ హిందుస్థాన్) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రూయ్యడి గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల చిన్నారి ఆత్రం గంగామణి కిడ్నాప్‌కు గురైన ఘటనలో జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి 6 గంటల్లోనే చిన్నారిని సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ నెల 28వ తేదీన రూయ్యడి గ్రామానికి చెందిన నిందితురాలు నైతం నాగుబాయి చిన్నారిని కుటుంబ సభ్యులకు తెలియకుండా ఆదిలాబాద్ పట్టణానికి తీసుకువచ్చి బస్టాండ్ ప్రాంతంలో తనకు తెలిసిన భారతి అనే మహిళ నిందితురాలికి అప్పగించింది. బాధితురాలి తల్లి ఆత్రం కప్లిబాయి తలమడుగు పోలీస్ స్టేషన్‌లో సాయంత్రం 5 గంటలకు ఫిర్యాదు చేయడంతో నిందితురాలిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి పర్యవేక్షణలో రూరల్ సీఐ రహీం పాషా, రూరల్ ఎస్సై విష్ణువర్ధన్, తలమడుగు ఎస్ఐ డి. రాధిక, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆదిలాబాద్, తాంసి తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, రహదారుల సీసీటీవీ ఫుటేజీలను సేకరించి సాంకేతిక ఆధారాలతో అన్వేషణ కొనసాగించారు.ఎలాగైనా చిన్నారిని గుర్తించి తల్లిదండ్రులకు చేర్చాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, పోలీసుల నిరంతర కృషి ఫలించి గత రాత్రి 11 గంటలకు ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడ నందు చిన్నారి ఉన్నట్లు గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ చిన్నారిని ఆమె తల్లిదండ్రులైనా ఆత్రం జంగు, ఆత్రం కప్లీ బాయి లకు అప్పగించారు. తప్పిపోయిన తమ కుమార్తె తిరిగి క్షేమంగా లభించడంతో చిన్నారి తల్లిదండ్రులు భావోద్వేగానికి గురై జిల్లా ఎస్పీతో పాటు గాలింపు చర్యల్లో పాల్గొన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసుల తక్షణ స్పందన వల్లే తమ కుమార్తె తిరిగి దక్కిందని పేర్కొంటూ జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, పిల్లలు కనిపించకపోయినా లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.కిడ్నాప్ చేసిన మహిళ నిందితురాలు నైతం నాగుబాయి మరియు చట్ట వ్యతిరేకంగా తన వద్ద బాలికను ఉంచుకున్న గుమ్మడి వార్ భారతి (25) ఓ/శీ సునీల్ అనే మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో ఈ మహిళ భారతిపై వ్యక్తిపై దాడి చేసిన కేసు మరియు తన కుమార్తెను రిమ్స్ నందు వదిలిపెట్టిన ఘటనలు నమోదైనట్లు తెలిపారు. బాలికను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ రహీం పాషా మరియు ఎస్ఐలు రాధిక, విష్ణువర్ధన్, సిబ్బంది లాలు, మనోజ్, శ్రీనివాస్, సాగర్, సంతోష్, మౌనిక, గంగారం, నరేష్, శివకృష్ణ, ప్రతాప్, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, తలమడుగు ఎస్ఐ రాధిక, బాలిక తల్లిదండ్రులు, గ్రామ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## వృద్ధులు, డిమెన్షియా రోగులకు మెరుగైన సేవల కోసం నిమ్స్

## - సటోరు ఫౌండేషన్ ఒప్పందం



హైదరాబాద్ ,(రిపబ్లిక్ హిందుస్థాన్)పంజాగుట్టలోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) మరియు సటోరు ఫౌండేషన్ వృద్ధులు, డిమెన్షియా (మతిమరుపు) మరియు ఇతర న్యూరోడిజెనరేటివ్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఉచిత మానసిక--సామాజిక సహాయక సేవలను అందించేందుకు అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పంద పత్రాలను నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. రాహుల్ దేవరాజ్ మరియు సటోరు ఫౌండేషన్ డైరెక్టర్ కనగాల సాయి చరణ్ పరస్పరం మార్చుకున్నారు.ఈ భాగస్వామ్యంతో నిమ్స్ న్యూరాలజీ, జెరియాట్రిక్ విభాగాల ఓపీడీలకు ప్రతి సంవత్సరం వచ్చే సుమారు 15 వేల మంది వృద్ధ రోగులకు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా మానసిక, సామాజిక సహాయక సేవలు అందించనున్నారు.సటోరు ఫౌండేషన్‌కు చెందిన శిక్షణ పొందిన వాలంటీర్లు న్యూరాలజీ, జెరియాట్రిక్ వార్డులు మరియు ఓపీడీలలో సేవలందిస్తూ డిమెన్షియా, ఇతర న్యూరోడిజెనరేటివ్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కౌన్సెలింగ్, జ్ఞాపకశక్తి సంబంధిత మార్గదర్శకత్వం, మానసిక ధైర్యాన్ని అందిస్తారు.ం ఇందులో రోజువారీ సంరక్షణ, ప్రవర్తనా సమస్యలను ఎదుర్కొనే విధానాలు, సంరక్షకులపై మానసిక ఒత్తిడిని తగ్గించే పద్ధతులపై అవగాహన కల్పిస్తారు. దీనివల్ల రోగులకు ఇంటి వద్ద మెరుగైన సంరక్షణ అందే అవకాశం ఉంటుంది.అర్హులైన వృద్ధులను ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకంలో నమోదు చేసేందుకు కూడా సటోరు ఫౌండేషన్ సహకారంఅందించనుంది.అదేవిధంగా నిమ్స్, సటోరు ఫౌండేషన్ సంయుక్తంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ చివరి సంవత్సరం విద్యార్థులకు జెరియాట్రిక్, డిమెన్షియా సంరక్షణపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. వృద్ధుల సంరక్షణ, పడిపోకుండా నివారించే చర్యలు, మానసిక--సామాజిక సహాయంపై వారికి శిక్షణ ఇవ్వనున్నారు.నిలుస్తుందని తెలిపారు.హైదరాబాద్‌కు చెందిన లాభాపేక్షలేని సంస్థ అయిన సటోరు ఫౌండేషన్, వృద్ధులు, న్యూరోడిజెనరేటివ్ వ్యాధులతో బాధపడుతున్నవారు మరియు వారి కుటుంబ సంరక్షకుల జీవన నాణ్యతను మెరుగుపరచేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కమ్యూనిటీ స్క్రీనింగ్, కేర్‌గివర్ శిక్షణ, వృద్ధుల హక్కుల పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## అనాథ విద్యార్థులకు విద్యా చేయూత

అనాథ విద్యార్థులకు రూ.2.52 లక్షల విద్యా సహాయం



ఆదిలాబాద్,(రిపబ్లిక్ హిందుస్థాన్) విద్యార్థులకు అందించే సహాయమే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని ముఖ్య అతిథులు అన్నారు. ఆడే సాకారం 10వ వర్ధంతి సందర్భంగా ఆడే సాకారం ఫౌండేషన్, శ్రీ కృష్ణ హాస్పిటల్ సహకారంతో 25 మంది అనాథ విద్యార్థులకు మొత్తం రూ.2,52,900 విద్యా సహాయం అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ.10,116 చొప్పున చెక్కులు పంపిణీ చేశారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, తల్లిదండ్రులు లేని విద్యార్థుల చదువుకు అండగా నిలవడం గొప్ప సేవ అని అన్నారు. విద్యతోనే జీవితంలో మార్పు సాధ్యమవుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. సమాజంలో సేవా భావం పెరగాలని, అవసరమైన వారికి చేయూత అందించాలని పిలుపునిచ్చారు.ఆడే సాకారం విద్యారంగం, సమాజ సేవలో చేసిన కృషిని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులు, సామాజిక సేవకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు,





## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం!



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ సీఎం రేవంత్ విమానంలో హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో ఆయన ప్రయాణించిన విమానం 20 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు సమాచారం. ఆ సమయంలో విమానంలో రేవంత్ సహా 226 మంది ప్రయాణికులు ఉన్నారు. రాత్రి 8:35 గంటలకు ఫ్లైట్ సురక్షితంగా

## సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి

### -డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ.అప్పయ్య



**హనుమకొండ** ,(రిపబ్లిక్ హిందుస్థాన్) సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల వద్ద ప్రాథమిక అవసరమైన మందులు, ర్యాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు.మంగళవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంచికల్‌పేట, నీరుకుల, గూడెపాడు ఆరోగ్య ఉపకేంద్రాల్లో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాలను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో నిల్వ ఉంచిన మందులు, ర్యాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వ్యాక్సిన్ల నిల్వలు, కోల్డ్ చైన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో జలుబు, జ్వరం, విరేచనాలు, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామస్థాయిలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.చేతులను తరచుగా శుభ్రంగా కడుక్కోవడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, ప్రతి వారం ఒక రోజు 'డ్రై డే' పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ పారిశుద్ధ్య చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అలాగే టీకాల కోసం ఆరోగ్య కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు మాతా-శిశు ఆరోగ్యం, పోషకాహారం, టీకాల ప్రాముఖ్యత, ప్రభుత్వ వైద్య సేవల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్వహించిన టీకా సెషన్లలో నీరుకుల, పెంచికల్‌పేట, గూడెపాడు గ్రామాల్లో డ్యూ లిస్ట్ ప్రకారం మొత్తం 12 మంది చిన్నారులు, గర్భిణీలకు అవసరమైన వివిధ రకాల టీకాలు విజయవంతంగా అందించినట్లు సంబంధిత ఏఎన్ఎంలు డీఎంహెచ్‌వోకు వివరించారు.జిల్లాలో ప్రతి ఆరోగ్య ఉపకేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతాయని, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ. అప్పయ్య పిలుపునిచ్చారు.

## తెలంగాణలో పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీ..

# నోటిఫికేషన్లు విడుదల

### అభ్యర్థులూ ఈ కింది పత్రాలు సిద్ధంచేసుకోండి!

పోలీస్ ఉద్యోగాలకు అర్హులైన ఆయా విభాగాల అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించే సమయంలో, తదుపరి ప్రక్రియలో సమర్పించడానికి ఈ కింది ధ్రువీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని బోర్డు కోరింది.

1. తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన లేటెస్ట్ ఎస్సీ కమ్యూనిటీ సర్టిఫికెట్ (SC Group-I, SC Group-II, SC Group-III సబ్-క్లాసిఫికేషన్‌తో)
2. 2026 ఏప్రిల్1 నాడు లేదా ఆ తర్వాత జారీ చేయబడిన జుబౌ (ఆర్థికంగా వెనుకబడిన తరగతుల) సర్టిఫికెట్
3. 2026 ఏప్రిల్1 నాడు లేదా ఆ తర్వాత జారీ చేయబడిన బీసీ అభ్యర్థుల నాన్-క్రీమీలేయర్ సర్టిఫికెట్
4. స్థానిక అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు (1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బోనాఫైడ్ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్లు

విభాగాలవారీగా ఖాళీల వివరాలు
పోలీస్(Police Department)
- పోలీస్ కానిస్టేబుల్ (సివిల్): 3,697
- పోలీస్ కానిస్టేబుల్ (AR): 1,052
- సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్): 148
- అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (FPB): 23
- రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (AR): 14
- రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (TGSP): 12
- పోలీస్ కానిస్టేబుల్ (SARCPL)-ఫైర్ ఫైటర్: 751

4. జైళ్లు ఀ సరిదిద్దే సేవల శాఖ (Prisons & Correctional Services)
- వార్డర్ (పురుషులు): 196
- డిప్యూటీ జైలర్ (పురుషులు): 14
- వార్డర్ (మహిళలు): 12
- డిప్యూటీ జైలర్ (మహిళలు): 1

ముఖ్యమైన సమాచారం ఀ దరఖాస్తు విధానం
- ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించే ఖచ్చితమైన తేదీలను త్వరలో మరో ప్రకటన ద్వారా వెల్లడించనున్నారు.



## ప్రాణం కాపాడిన బాలుడికి...

### అమెరికా అధ్యక్షుడి అభినందనం!ధైర్యానికి దక్కిన అత్యున్నత గౌరవం..!

వాషింగ్టన్ : ప్రాణాపాయంలో ఉన్న ఓ చిన్నారి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసోపేతంగా ముందుకొచ్చిన 16 ఏళ్ల యువ లైఫ్‌గార్డ్ ధైర్యం ఇప్పుడు అమెరికా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఆ బాలుడి సాహసానికి ముగ్ధుడైన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అతడిని అతని కుటుంబ సభ్యులతో కలిసి వైట్‌హౌస్‌కు ప్రత్యేకంగా ఆహ్వానించనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా తన సామాజిక మాధ్యమ వేదికలో ట్రంప్ స్పందిస్తూ, ప్రాణాలను కాపాడిన ఆ యువకుడు దేశం గర్వించే నిజమైన హీరో అని కొనియాడారు. అతడికి అమెరికాలోని అత్యున్నత పౌర గౌరవాల్లో ఒకటైన "హై సివిలియన్ హానర్"ను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు."ఈ వీరోచిత యువకుడిని, అతని కుటుంబ సభ్యులను, అవసరమైతే అతడు ప్రాణాలు కాపాడిన బాలుడితో కలిసి వైట్‌హౌస్‌కు ఆహ్వానిస్తాం. అతడు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించాడు. ఈ గౌరవానికి పూర్తిగా అర్హుడు" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.ఒక్క క్షణం ఆలస్యం చేసి ఉంటే ఓ ప్రాణం కోల్పోయేదని, అలాంటి సమయంలో ఏమాత్రం భయపడకుండా ముందుకొచ్చి ఓ చిన్నారి ప్రాణాలను కాపాడిన ఈ యువకుడి సేవాభావం దేశానికి ఆదర్శమని ట్రంప్ అభినందించారు.



## పారదర్శకతకు ప్రాధాన్యం..

### - నీట్ యూజీ కౌన్సెలింగ్‌పై కేంద్రం ఫోకస్
### - ఒక్కసారి మాత్రమే కాలేజీ రిపోర్టింగ్..
### - ఆన్‌లైన్ ధ్రువపత్రాల పరిశీలనకు ప్రాధాన్యం



న్యూఢిల్లీ ,(రిపబ్లిక్ హిందుస్థాన్):నీట్ (యూజీ)-2026 కౌన్సెలింగ్ సన్నాహకాలపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా అండర్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సుల ప్రవేశ ప్రక్రియను పారదర్శకంగా, ప్రతిభ ఆధారితంగా, సాంకేతికతతో కూడిన విధానంలో, విద్యార్థులకు అనుకూలంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నడ్డా సూచించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి దశలో సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పరీక్షల్లో అక్రమాలకు కఠిన చెక్.. లోక్‌సభలో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ఆమోదందేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తును రక్షించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026కు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ చారిత్రాత్మక చట్టం ద్వారా ప్రభుత్వ పరీక్షల పారదర్శకత, విశ్వసనీయతను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల ఆశయాలను కాపాడేందుకు కఠిన నిబంధనలు అమల్లోకి రానున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రశ్నపత్రాల లీకులు, పరీక్షల్లో మోసాలు, సాంకేతిక దుర్వినియోగం వంటి అక్రమాలకు పాల్పడే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకునేలా న్యాయపరమైన వ్యవస్థను మరింత బలపరిచింది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే వారికి ఎలాంటి ఉపశమనం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.అదేవిధంగా, దేశంలోని పరీక్షల నిర్వహణ వ్యవస్థలో దీర్ఘకాలిక సంస్కరణల కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త నందన్ నిలేకని నేతృత్వంలో నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూా) పనితీరు, పరీక్షల నిర్వహణ విధానం, సాంకేతిక భద్రత, పారదర్శకత తదితర అంశాలపై సమగ్ర సంస్కరణలకు సంబంధించిన సూచనలు అందించనుంది.నీట్ (చీజుజు) పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఘటన అనంతరం కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించిందని కేంద్ర నాయకత్వం పేర్కొంది. అక్రమాలకు కారణమైన వారిపై చర్యలు ప్రారంభించడంతో పాటు, లీక్ అయిన పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఫలితాలను కూడా ఆలస్యం చేయకుండా ప్రకటించడం ద్వారా విద్యార్థుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించిందని పేర్కొంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేసింది. ప్రజా పరీక్షల విశ్వసనీయతను కాపాడటం, ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వడం, సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంది.దేశ అభివృద్ధికి యు వతే బలమని, వారి కలలను సాకారం చేసే పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని పేర్కొంటూ, అక్రమాలకు పాల్పడే ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతమని, దేశ నిర్మాణంలో యువత ప్రతిభ, క్రమశిక్షణ, నిజాయితీ కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

## ఖర్గేను కలిసిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు



ఢిల్లీ ,(రిపబ్లిక్ హిందుస్థాన్)టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. ఖర్గేతో విలువైన చర్చ జరిగిందని, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన అందించిన మార్గనిర్దేశం తమకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.అంతకముందు, ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసే అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు దామోదర రాజనర్సింహ, వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు.సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలు, ఎన్నికల హామీల అమలు, వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నాయకత్వం సూచించినట్లు సమాచారం.అలాగే ప్రజల నుంచి వచ్చే సమస్యలను వేగంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పార్టీ వ్యవస్థను బలోపేతం చేయడం, జిల్లా, నియోజకవర్గం, మండల, బూత్ స్థాయి కమిటీల పనితీరును మెరుగుపరచడం, సభ్యత్వ విస్తరణ, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం వంటి అంశాలపై కూడా

## బంగారం ధర పరుగులు... కొనుగోలుదారులకు మళ్లీ షాక్!



హైదరాబాద్ :బిజినెస్ ప్రతినిధి : బంగారం ధర మరోసారి పరుగులు తీసింది. రెండు రోజుల పాటు స్థిరంగా ఉన్న ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పెట్టుబడుల కోసం బంగారం కొనాలని భావిస్తున్న వారికి ఇది మరో షాక్‌గా మారింది. దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.930 పెరిగి రూ.1,45,860కు చేరగా, 22 క్యారెట్ల బంగారం రూ.850 పెరిగి రూ.1,33,700 ధరకు చేరుకుంది.అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం బలంగా నిలబడుతోంది. ఔన్సు (31.10 గ్రాములు) స్పాట్ గోల్డ్ 4,100 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, దేశీయ ఎంసీఎక్స్ (వీజశ)లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు సుమారు రూ.1.43 లక్షల వద్ద కొనసాగుతున్నాయి.బంగారం ధరల పెరుగుదలకు ఒకే కారణం లేదు. ప్రపంచ మార్కెట్లలో మూడు ప్రధాన అంశాలు కలిసి ఈ పెరుగుదలకు దారితీశాయి.